# మాయ



**పైడిపల్లి నిర్మల**

"జ్ఞానోదయం అంటే యేమిటి? ఒక్కోసారి అనుకోకుండా అందుకోసం నిరంతరాన్వేషణ జరగకుండానే మామూలు మనిషికూడా జ్ఞానోదయం కలగవచ్చు. అయితే మామూలు మనిషి ఆ ప్రభావం దిగిపోయిన మరుక్షణంలో మళ్ళీ మాయలోపడి మామూలు మనిషి అయిపోతుంటాడు." అయ్యంగారి మాటలు నన్నేదో అనుభవ ప్రాంగణంలోకి నడిపిస్తున్నాయి.

చిన్నమ్మకు భర్తవున్నాడు. తనవ్వి విలా మాట్లాడకుండా కళ్ళు పెద్దవిచేసి స్వచ్ఛమైన చూపు పరిచే మూగ కూతురుంది. పదకొండేళ్ళ ప్రాయంలోనే బ్రతకడానికి పనికొచ్చే అన్ని విద్యలూ నేర్చుకున్న యింకో కూతురుంది. అక్క జగదీశ్వరికి, బావకు, అమ్మా నాన్నకూ, తమ్ముడికీ, ఆయన భార్యకూ అందరికీ సౌకర్యాలు అమర్చిపెట్టే జీతంలేని పని మనిషి చిన్నమ్మ!

వెలుగురేకలు విచ్చుకునే ఆ తెల్లవారుజామున.... దేవునిగదిలో చిన్నమ్మ వాయించే ఆ చిరుగంట శబ్దానికి కాచుకుని వుంటాను ఆ నవ్వడి. నా గుండె గుడిలో మధుర శబ్ద తరంగాలను పరుస్తూ, పారవశ్యంలో ముంచేసేది.

తెల్లవారిందా....చిన్నమ్మ రక్త సంబంధీకులు గుక్కెడు గుక్కెడుగా ఆమె రక్తం తాగడం కనిపించేది.

"ఏ పనీ చేసిదావదు. అన్నిటికీ పెద్దమ్మే రావాలి" తనను పెంచుకుంటున్నందుకు పెద్దమ్మ మెప్పు సంపాదించుకోవాలని శ్రమపడే పెద్దకూతురు వరస యిది!

"ఏం జాతకం తల్లీ! శత్రువులు పుడతారు కడుపున యిదే కావాల" కడుపారడిబ్బిన కన్నతల్లి దీవెన!

"పొద్దున్నే నీ మొకం చూపకు" ఈమాట కన్నతండ్రిది! చిన్నమ్మకు ఈ బాధలన్నీ ఒకెత్తు. తన మూగ కూతురును పెట్టేబాధలొకెత్తు? చిన్నమ్మ కష్టాలకు నా హృదయం కరిగిపోయింది. వాళ్ళనేం చెయ్యాలి? నల్లముసుగేసుకుని అర్ధరాత్రి, జగదీశ్వరి పీక పట్టుకుని, చిన్నమ్మనలా కష్టపెట్టకని జడిపించాలనిపించేది అంతలో యిట్లు మారాను లంకనించీ దూరంగా వచ్చినట్లుంది కనీ. ఆ లంకలో వున్న సీతమ్మను గురించే నా ఆలోచనంతా! చిన్నమ్మ చిరునవ్వు. ఆ ప్రశాంత సమయంలో హృదయంలో మలయమారుతం మీముగా కదిలించే ఆ గంట చప్పుడు - వినాలని తహ తహ: "కలడు కలండనెడి వాడు కలడో? లేడో" అనే మీమాంస, తర్కించేది. చిన్నమ్మ చిరునవ్వును చూస్తే "కలడో లేడో" అనేవాడు "కలడనే" అనిపించేది.

చిన్నమ్మ పక్కింటావిడ ఆమె అనారోగ్యాన్ని గురించిన ఆ వార్త చెప్పగానే, యింక ఆగలేక పరుగెత్తాను. ఆ స్థితిలో హింసించే ఆ రాక్షసుల మధ్య శాంతి కురిసే చిన్నమ్మను చూశాను. అదేం నవ్వు? మరణశిక్ష అనుభవిస్తుంటే పైశాచిక ఆనందంతో చుట్టూ చూస్తున్న మనుష్ల ప్రవర్తనా సేచూపు దేవగాత చూపే ఆ నవ్వు చూస్తుంటే జీవితంలో కష్టాలనేవి చాలా స్వల్ప విషయాలుగా భావించాను. సముద్రాని కవతల సాయం సంధ్యలో, సింధూర కాంతులు చిమ్మే సూర్యుణ్ని చూసినట్లుగా చూశాను చిన్నమ్మను. ఆ అనుభవం....జ్ఞానోదయమా?

"నే చెప్పింది కాదంటారా?" అయ్యంగారి ప్రశ్న వినిపించింది.

"అవును" అన్నాను.

అవును నేనూ మామూలు మనిషినే! అంత గొప్ప అనుభవమూ కరిగిపోయి మాయ కమ్ముకుంటూ నేను మళ్ళీ మామూలు మనిషినే! ★

